క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగంపై కళాజాత



కొల్చారం(నర్సాపూర్): జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని బుధవారం రంగంపేట గ్రామంలో కళాజాత నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు కళాకారులు ఓటు హక్కుపై అవగాహనను పాటల ద్వారా ప్రజలకు వివరించారు. ప్రతీ ఒక్కరు ఓటును వినియోగించుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీతో అభివృద్ధి సాధ్యం

జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్



ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ విజయ్ కుమార్

నిజాంపేట(మెదక్): అని రంగాల్లో మెదక్ అభివృద్ధి చెందాలంటే మెదక ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలిపించుకోవాలని జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీకి ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జీపీ స్వామి, పోచయ్య, చంద్రశేఖర్, రమేశ్, ప్రవీణ్, రాజిరెడ్డి, నరేష్ మహంకాళి, ఆముద రాజు, సిద్దరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దామోదర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. కౌడిపల్లిలో గత ఏడాది ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కాగా బీఎస్సీ, బీజెడ్సీ, బీకాంతో పాటు కంప్యూటర్ సైన్స్, బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు కౌడిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

మహిళలకు అండగా అభయ ఫౌండేషన్



మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ సర్టిఫికెట్లను అందిస్తున్న ఫౌండేషన్ అధినేత

మనోహరాబాద్(తూప్రాన్): పేద మహిళలకు అండగా అభయ ఫౌండేషన్ సేవా సంస్థ ఉంటుందని ఫౌండేషన్ అధినేత బాలచందర్ అన్నారు. బుధవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనిత ఉచితంగా కుట్టు మిషన్‌ను మహిళలకు నేర్పించారు. మూడు నెలలుగా నేర్చిన వారికి సబ్సిడీపై కుట్టు మిషన్‌తో పాటు సర్టిఫికెట్స్‌నుబీజేపీ మండలాధ్యక్షుడు నరేందర్ చారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభయ సంస్థ వారు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ఇచ్చి, కుట్టు మిషన్లు సైతం అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, శంకర్, గోపాల్, మహిళా సమైఖ్య సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నిజాంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్‌లు బుధవారం నిజాంపేట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నసీరొద్దీన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, చిన్నపైడి శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరో మంది గ్రామస్తులు బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, నాగిరెడ్డి, రాజేందర్‌గౌడ్, సుధాకర్, లక్ష్మణ్, రాములు, ఎల్లం, కొమురయ్య, గంగారం తదితరులు పాల్గొన్నారు.

చేగుంట (తూప్రాన్): మండలంలోని బి. కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే సంక్షేమం



శివ్వంపేట(నర్సాపూర్): చెన్నాపూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్‌ఎస్ పాలనలోనే సంక్షేమం ఉందని, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం చెన్నాపూర్ గ్రామంలో ఓటర్లతో కలిసి మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. బీఆర్‌ఎస్ మెదక్ అభ్యర్థి విద్యావంతుడైన వెంకట్రామిరెడ్డి గెలిస్తే, అతని సొంత రూ.100 కోట్ల నిధుల ద్వారా యువతకు విద్య, ఉపాధి కోసం ఖర్చు చేస్తాడని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సమస్యల పరిష్కారం

కౌడిపల్లి(నర్సాపూర్): బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని మండల అధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని పీర్లతండాతో పాటు పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రావ్, ఎల్లం, లక్ష్మణ్, నవీన్, మనోహర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, అమర్‌సింగ్, సాయాగౌడ్, రహీం, గౌరీరెడ్డి, కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ రాణి సత్యనారాయణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు, శ్రీలత, సత్యనారాయణ, ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రవి ముదిరాజ్, హైమద్, వేణు, మల్లారెడ్డి, కృష్ణ, రాజు, ఏసుదాస్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఆర్‌ఎస్ ప్రచారం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులుప్రచారం చేశారు.

రఘునందన్‌ను గెలిపించండి



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు మురళీయాదవ్



కౌడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం

కొల్చారం(నర్సాపూర్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్‌రావు గెలిపించాలని ఆ పార్టీకి చెందిన మండలాధ్యక్షుడు దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయిని జలాల్పూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

నర్సాపూర్: బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి నర్సాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేందర్, రమేష్‌గౌడ్, సురేశ్, యాదగిరి, ఆంజనేయులుగౌడ్, మేఘరాజ్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా మండల కేంద్రం వెల్దుర్తిలో ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి వెంకటేశం ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్‌తో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీబీ.పాటిల్ గెలుపు ఖాయమని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. పెద్దశంకరంపేట, కొత్తపేట, చీలాపల్లి, కమలాపూర్, మక్తలక్ష్మాపూర్, టెంకటి తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సూర్య ప్రకాష్, అశోక్, సుభాష్, శ్రావణ్ తదితరులున్నారు.

ఇంటింటి ప్రచారం

అల్లాదుర్గం(మెదక్): మండల వ్యాప్తంగా ఆయా పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు యాదగిరి, నాయకులు అభిషేక్, సాయ గౌడ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని రాయిలాపూర్, లింగంపల్లి, కౌడిపల్లిలో బీజేపీ నాయకులు రాజేందర్, రాకేష్, కృష్ణ, అశోక్ తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



తూప్రాన్: కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. చేగుంట తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం ఇబ్రహీంపూర్, బోనాల, బి కొండాపూర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, సర్వేయర్ రవీందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు ఉన్నారు.

తూప్రాన్: అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ జయచంద్రరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇస్లాంపూర్, దాతర్‌పల్లి, వెంకటాయిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రుక్మిణి, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

గ్రేడింగ్ తక్కువగా వచ్చిందని..

పదో తరగతి విద్యార్థి బలవన్మరణం

మెదక్ మున్సిపాలిటీ: పదో తరగతి ఫలితాల్లో గ్రేడింగ్ తక్కువగా వచ్చిందని మనో వేదనతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మెదక్ పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ దిలీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం కలాన్‌శెట్టిపల్లికి చెందిన విజ్జమగ్రి భిక్షపతి ఉద్యోగ రిత్యా మెదక్ పట్టణంలోని ఫత్తేనగర్ వీధిలో నివాసం ఉంటున్నాడు. ఆయన పెద్ద కొడుకు మణికంఠ(15)కు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 8.8 జీపీఏ వచ్చింది. అప్పటి నుంచి విద్యార్థి మార్కులు తక్కువగా వచ్చాయని బాధపడుతుండగా తల్లిదండ్రులు ధైర్యం చెప్పినట్లు తెలిసింది. అయినప్పటికీ మనోవేదనకు గురైన మణికంఠ బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్రూంలో ఉరివేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మణికంఠ

అందరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

నిజాంపేట(మెదక్): వేసవి కాలంలో పెద్దలు, పిల్లలు యాత్రలు, విందులు, విలాసాలకు పరిగెత్తే ఆలోచనలు విరమించి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ఆరోగ్యమే మహాభాగ్యం యూత్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ సంపత్ కుమార్ తెలిపారు. అదేవిధంగా రామాయంపేట బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ శిక్షణ ఇస్తామన్నారు.



నిజాంపేటలో కరాటే తరగతులు నిర్వహిస్తున్న యూత్ సభ్యులు

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

చిన్నశంకరంపేట(మెదక్): ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులకు సంబంధించి నార్సింగి మండల కేంద్రంలో బుధవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నార్సింగి మండలంలోని 9 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన పనుల సామాజిక తనిఖీ ఎంపీపీ కార్యాలయంలో చేశారు. ఎన్నికల కోడ్‌తో ఇన్‌కెమెరా పద్దతిలో నిర్వహించిన సామాజిక తనిఖీకి అధికారులు మినహా ఇతరులకు సమాచారం అందించలేదు. ఈ సందర్భంగా ఉపాధిహామీ సిబ్బంది, గ్రామ కార్యదర్శులకు రూ.38 వేలు జరిమానా విధించగా, మరో రూ.37,256 రికవరీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ విరోజ తెలిపారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ ప్రభాకర్, ఎంపీడీఓ చిన్నరెడ్డి, ఈజీఎస్ ఏపీఓ రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బగలాముఖీ ఆలయంలో అమావాస్య పూజలు



హోమం నిర్వహిస్తున్న పండితులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆంజనేయశర్మ, సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో హరిద్వార్చన, విశేష పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ భూదాత రమేశ్‌గుప్తా, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్, పోచగౌడ్, కొండల్, నాగరాజు, వెంకటేశ్ ఉన్నారు.

ప్రాణాలు కాపాడుతున్న రక్తదానం

రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు

రామాయంపేట(మెదక్): ఆపద సమయంలో రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ స్థాపకులు హెన్రీ డోనంట్ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని అక్కన్నపేట, ఝాన్సిలింగాపూర్ గ్రామాల్లో మెడిసిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్థ తరచూ రక్త, అవయవదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు గ్రామాల్లో డాక్టర్ల బృందం రోగులను పరీక్షించి వైద్య సేవలు అందజేశారు. ఆపరేషన్లు అవసరమున్న వారికి సంస్థ ఖర్చులతో రెండు, మూడు రోజుల్లో హైదరాబాద్‌లో ఉన్న ఆస్పత్రికి తరలించి ఆపరేషన్లు చేయిస్తామని రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సంస్థ సభ్యులు లక్ష్మణ్‌యాదవ్, యాదగిరి, శ్రీనివాసశర్మ, సుభాశ్ చంద్రబోస్, కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

గొప్పలు చెప్పడం తప్ప ఏం చేశారు?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్

మెదక్‌జోన్: ఏడుపాయలకు రూ.100 కోట్లు, మెదక్‌కు మెడికల్ కళాశాల మంజూరు అంటూ గొప్పలు చెప్పడం తప్ప తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి జిల్లాకు ఏం చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ కేసీఆర్‌ను ప్రశ్నించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఏర్పాటు కోసం ఏళ్ల తరబడి పోరాటం చేశామన్నారు. దీనిని తరలించడం ఎవరికి సాధ్యం కాదన్నారు. గజ్వేల్, సిద్దిపేటకు రింగ్‌రోడ్డు మంజూరు చేసిన కేసీఆర్ మెదక్‌ను ఎందుకు మరిచారన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండు అవినీతి, అబద్ధాల పునాదులపై ఏర్పడిన పార్టీలని విమర్శించారు. దుబ్బాకలో రఘునందన్‌రావు చెల్లని రూపాయి అంటూ విమర్శించారని.. కేసీఆర్, కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి చేతిలో చిత్తుగా ఓడిపోయిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సర్వేలన్నీ బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): ముట్రాజ్‌పల్లిలో ఉపాధిహామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం చేస్తున్న మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ముట్రాజ్‌పల్లి నల్లకుంటలో ఉపాధిహామీ పనుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నేటి సభను విజయవంతం చేయాలి

ఈనెల 9న నర్సాపూర్‌లో ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే బహిరంగసభకు ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, నాయకులు శివాంజనేయులు, దుర్గాగౌడ్, అజారొద్దీన్, మహ్మద్, లింగంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, బాలరాజు, పత్తినాయక్, షఫి తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా ప్రచారం

కొల్చారం(నర్సాపూర్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మందులుగా మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఆ పార్టీ జిల్లా నాయకురాలు సుహాసిని రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మెదక్ మార్కెటింగ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్దన్, అంసాన్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భూ నిర్వాసితుల అధ్యక్షుడు మైలారం నర్సింహ కాంగ్రెస్‌లో చేరారు. చెట్లగౌరారం, రంగాయపల్లిలో తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు.

మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

వెల్దుర్తి(తూప్రాన్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మండలంలోని ఆరెగూడెంలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కుస్తి శేఖర్, ఆంజనేయులు, రవితేజ, కుమార్ పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుహాసినిరెడ్డి, రవిందర్‌రెడ్డి గణేశ్ ఉన్నారు.

ఇంటింటా ప్రచారం

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నీలం మధుముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఘట్టాగౌడ్, సిద్దాగౌడ్, మురళి, భాను, దాసు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటువేస్తేనే పేదలకు మేలు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా గోవర్ధన్ ఉపాధిహామీ ప్రదేశంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శేరిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన్న కృష్ణాగౌడ్, బాలాజీ, వెంకట్‌గౌడ్, నర్సింలుగౌడ్, భిక్షపతి ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి అన్నారు. మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బలరాం, సురేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

రేగోడ్(మెదక్): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా, మాజీ ఎంపీటీసీ నరేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.రాధకిషన్, మాజీ చైర్మన్‌లు శ్యాంరావ్ కులకర్ణి, రాధకిషన్, నాయకులు రాజు, రాములు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దేవుని పేరిట రాజకీయం తగదు

పాపన్నపేట(మెదక్): దేవుడి పేరిట రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ నాయకుడు అల్లారం రత్నయ్య డిమాండ్ చేశారు. ఆయన పార్టీ కార్యకర్తలతో కలసి బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభిన్న కుల మతాలకు నిలయమైన భారతదేశంలో రామ మందిరం పేరిట ఓట్లు దండుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మయ్య, మైనారిటీ హక్కుల పోరాట సమితి ఖాజీం, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కొబ్బరికాయలు, పూజా సామగ్రి కోసం టెండర్

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మకాల కోసం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ తెలిపారు. ఈ నెల 17న ఆలయం వద్ద 11 గంటలకు వివిధ విక్రయాల కోసం జరిగే వేలంపాటలో పాల్గొనే వారు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించాలన్నారు.

◆ నిజాంపేటలో భారీ వర్షం

నిజాంపేట (మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో భారీ వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోయింది. కొన్ని గ్రామాల్లో వడగండ్ల వాన కురిసింది.

◆ ఈదురుగాలులతో నేలకొరిగిన చెట్లు



హవేళిఘణాపూర్(మెదక్): మెదక్, హవేళిఘణాపూర్ మండలాల్లో మంగళవారం రాత్రి వీచిన ఈదురుగాలులతో మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామ శివారులో చెట్లు నేలకొరిగాయి.

◆ వ్యక్తి అదృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యమైన ఘటన మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్లకల్‌లో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోదాల సుశీల, శంకరయ్య కుమారుడు రాజుకు మూడేళ్ల కిందట రితిషతో వివాహం జరిగింది. ఏడాది తర్వాత ఇద్దరి మధ్య గొడవలు కావడంతో భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. రెండు రోజుల కిందట భార్యకు ఫోన్ చేసి గొడవపడ్డాడు. మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం రాజు తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

◆ రజకుల శ్రేయస్సు బీఆర్‌ఎస్ పట్టించుకోలే

రామాయంపేట(మెదక్): రజకుల శ్రేయస్సు బీఆర్‌ఎస్ పట్టించుకోలేదని రజక సంఘం మెదక్ నియోజకవర్గం ఇన్‌చార్జి సిద్దరాంలు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోనాపురం వెంకటి ఆరోపించారు. బుధవారం రామాయంపేటలో జరిగిన సంఘం సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆరోపించారు.

◆ అడ్మిషన్లు ప్రారంభం

నర్సాపూర్ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు దోస్త్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించినట్లు నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పెద్ద చింతకుంట) ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ బుధవారం తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు దోస్త్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆధార్, ఎస్ఎస్‌సీ, ఇంటర్ మెమోలు, ఆదాయ, ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ ఫీజు, కలర్ పాస్ ఫొటోలు 2 జత చేయాలని తెలిపారు. బీఎస్సీ, బీజెడ్ సీ, ఎంపీసీతో పాటు తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో 9441541700 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

◆ కాంగ్రెస్ ప్రచార కన్వీనర్‌గా రామచందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ప్రచార కన్వీనర్‌గా రామాయంపేటకు చెందిన పల్లె రామచందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధు యాస్కీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనను ప్రచార కన్వీనర్‌గా నియమించినందుకు మంత్రి శ్రీధర్‌బాబు, వెంకటస్వామి, దిలీప్ కుమార్‌కు రామచందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

◆ సురేష్ షెట్కార్‌ను గెలిపించాలి



పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు మండలంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పెద్దశంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గంగారెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎన్.సంతోష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుగౌడ్, విఠల్‌రెడ్డి, ప్రణయ్, ప్రణవ్, వాసీం, లక్ష్మణ్, నారాయణ, పున్నయ్య, హరికిషన్, నర్సింహచారి, సత్యనారాయణ, జహంగీర్, యాదగిరి, మానిక్యం తదితరులున్నారు.